

సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

ఆదివారం 07 డిసెంబర్ 2025 పేజీలు 8






# సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళు

## ఎవ్వరు అడ్డుపడినా ఎస్ఎల్‌బీసీ పూర్తి చేస్తాం

- దేవరకొండ గడ్డ.. కాంగ్రెస్ పార్టీ అడ్డా..
- నియోజకవర్గం అభివృద్ధికి నా వంతు కృషి చేస్తా
- జూనియర్ కళాశాల అభివృద్ధికి రూ.6 కోట్ల నిధులు ఇస్తాం
- తెలంగాణలో రెండేళ్లుగా గడీల పాలన పోయింది
- 61 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చాం
- రూ.25614 కోట్ల రైతు రుణమాఫీ చేశాం
- న్రియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చాం
- సన్న బియ్యం ఏ రాష్ట్రంలో రేషన్ కార్డు ద్వారా ఇవ్వడం లేదు
- దేశంలోనే రాష్ట్రాన్ని 'నెంబర్' వన్ గా నిలబెడతా
- దేవరకొండ బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**మేజర్ న్యూస్, ఉమ్మడి నల్లగొండ జిల్లా బ్యూరో:**
ఈ ప్రభుత్వ హయాంలోనే ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టు పూర్తి చేసి నల్గొండ జిల్లాకు నీరు అందిస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు.ఎస్ఎల్‌బీసీ పనులు ప్రారంభించగానే సొరంగంలో దురదృష్టవశాత్తు ప్రమాదం జరిగింది. సొరంగంలో ప్రమాదం జరిగితే భారత రాష్ట్ర సమితి నేతలు సంబరపడ్డారు. ఏదేమైనా టన్నెల్‌ను పూర్తి చేసి నీరు అందిస్తాం" అని సీఎం అన్నారు. దేవరకొండ నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించిన ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమానికి హాజరై సుమారు 20 కోట్ల రూపాయల వ్యయంతో దేవరకొండ మున్సిపాలిటీలో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అంతేకాక మెప్మా మహిళా సంఘాలకు 11 కోట్ల 33 లక్షల 46వేల రూపాయల బ్యాంకు లింకేజీ చెక్కులను అందజేశారు. రూ.23 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడారు.



(పూర్తివార్త 2వ పేజీలో)

## మూడో విడత పోలింగ్‌కు ఏర్పాట్లు చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ తేజాస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట, మేజర్ న్యూస్**
మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ కు అన్నిరకాల ముందస్తు ఏర్పాట్లుచేసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజాస్ నంద్ లాల్ పవార్ అన్నారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లాలోని ఆర్డీవోలు, తాసిల్దార్లు, ఎంపీడీవోలు, ఎలక్షన్‌స్పెషల్ ఆఫీసర్లతో కలెక్టర్ వెబ్ ఎక్స్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాటా్లడుతూ చివరి విడత గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా ఎలక్షన్‌విధులు కేటాయించిన సిబ్బంది సర్పంచ్ వార్డు సభ్యుల స్క్రూటీని, ఉప సంహరణ అనంతరం పోలింగ్ కు సక్రమమైన ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. పోలింగ్ స్టేషన్లో మౌలిక సదుపాయాలు చూసుకోవాలనిఅలాగే ఫెసిలిటేషన్ సెంటర్లు, డిస్ట్రిబ్యూషన్ సెంటర్లు, మెటీరియల్ పంపిణీ, వాహనాలు ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ కు సంబంధించి స్టేజి 1 ఆర్ ఓ లు 37 ఏ రిజిస్టర్ లో సర్వీస్ ఓటర్ల వివరాలు నమోదు చేయాలని, స్టేజి 2 ఆర్ ఓ లు 37 సి రిజిస్టర్ లో ఎన్నికలలో విధులు నిర్వహించే వారి వివరాలు తప్పని సరిగా నమోదు చేయాలని అన్నారు.రిటర్నింగ్ అధికారులు సంబంధిత గ్రామ పంచాయతీ లోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి అన్ని మౌళిక వసతులు ఉన్నాయో లేవో పరిశీలించాలని అలాగే పోలింగ్ తరువాత ఓట్లను కౌంటింగ్ చేయుటకుతగ్గిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కె సీతారామారావు, డిపిఓ యాదగిరి, డిఆర్‌డిఏ పిడి వివి అప్పారావు, డివిజనల్ పి ఓ నారాయణరెడ్డి పాల్గొన్నారు.



## ఎన్నికల విధులకు, శిక్షణకు హాజరుకాని వారిపై సస్పెన్షన్ వేటు తప్పదు

### జిల్లా కలెక్టర్ హనుమంతరావు

**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్:**
జిల్లాలో గ్రామపంచాయతీ సాధారణ మూడు విడతల్లో జరిగే ఎన్నికలకు సంబంధించి శిక్షణ తరగతులకు ఎవరైనా గైర్హాజరు అయినా, ఎన్నికల విధులు ఆర్డర్ కాపీ తీసుకోకపోయిన, ఎన్నికల విధులకు హాజరు కాకపోయిన వారిపై సస్పెన్షన్ వేటు తప్పదని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల విధులు ప్రతి ఒక్కరు సక్రమంగా నిర్వహించి ఎన్నికలు సజావుగా జరిగేందుకు బాధ్యతతో విధులు నిర్వహించాలన్నారు. జోనల్,రిటర్నింగ్, ప్రిసైడింగ్, అధికారుల శిక్షణ తరగతుల్లో కలెక్టర్ పాల్గొని మొదటివిడత జరిగే గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల విధులు చాలా కీలకమైనదని, ప్రతి అంశం పైన క్షుణ్ణంగా అవగాహన కల్పించుకుని విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ హనుమంత రావు సంబంధిత అధికారులకు సూచించారు.శనివారం ఆలేరు,రాజాపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో తొలి విడతగా ఆలేరు, రాజాపేట, యాదగిరిగుట్ట, ఆత్మకూర్, బొమ్మలరామారం, తుర్కపల్లి లోని మండలాలలో ఈ నెల 11న ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో, స్టేజ్ -2 శిక్షణ లో జోనల్ అధికారులు, రిటర్నింగ్ అధికారులు, ప్రిసైడింగ్ అధికారుల శిక్షణతరగతులలో కలెక్టర్,రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డితో కలసి పాల్గొన్నారు గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం ముందస్తుగానే అన్ని ఏర్పాట్లను పూర్తి చేసుకోవాలని సూచించారు. నియమ, నిబంధనలపై పూర్తి అవగాహనను ఏర్పర్చుకోవాలని, ఎలాంటి వివాదాలు, తప్పిదాలకు తావులేకుండా నిబంధలను తుచ తప్పకుండా పాటిస్తూ ఎన్నికల విధులను జాగ్రత్తగా నిర్వర్తించాలని హితవు పలికారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారులు క్రియాశీలక పాత్ర పోషించాల్సి ఉంటుందన్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా సమయ పాలనను (మిగతా వార్త 2వ పేజీలో)

# సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళు








**మేజర్ న్యూస్, ఉమ్మడి నల్లగొండ జిల్లా బ్యూరో:** రాబోయే రోజుల్లో దేశంలో తెలంగాణ రాష్ట్రాన్ని నంబర్ వన్ గా నిలబెడతామని రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి అన్నారు. ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలలో భాగంగా శనివారం ఆయన నల్గొండ జిల్లా, దేవరకొండ నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించిన ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమానికి హాజరై సుమారు 20 కోట్ల రూపాయల వ్యయంతో దేవరకొండ మున్సిపాలిటీలో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అంతేకాక మెప్మా మహిళా సంఘాలకు 11 కోట్ల 33 లక్షల 46వేల రూపాయల బ్యాంకు లింకేజీ చెక్కులను అందజేశారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలులో, గంజాయిని అరికట్టడంలో, విద్య, వైద్యం, తదితర రంగాలలో తెలంగాణ రాష్ట్రం ఇప్పటికే దేశంలోనే మొదటి స్థానంలో ఉందని అన్నారు. డిసెంబర్ 8, 9 తేదీలలో మహేశ్వరంలో నిర్వహించనున్న తెలంగాణ రైజింగ్ సమ్మిట్ లో తెలంగాణ అభివృద్ధి ,సంక్షేమాలను ప్రపంచానికి కళ్ళకు కట్టినట్లు చూపించే ప్రయత్నం చేస్తున్నామన్నారు.

దేవరకొండ నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామని, దేవరకొండ నియోజకవర్గానికి నర్సింగ్ కళాశాలను ఇస్తామని, ఇందుకుగాను వెంటనే అంచనాల రూపొందించి పంపించాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు. దేవరకొండ నియోజకవర్గం లో తండాల నుండి మండలాలకు, మండలాల నుండి జిల్లా కేంద్రానికి, జిల్లా కేంద్రం నుండి హైదరాబాద్ కు రహదారులు నిర్మించేందుకు అలాగే ఇతర అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు జిల్లా ఇన్చార్జి మంత్రి ,అలాగే రోడ్లు ,భవనాలు, పంచాయతీరాజ్ శాఖ మంత్రులను దేవరకొండ కు పంపించి దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్ కోరిన విధంగా దేవరకొండ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై ప్రత్యేక సమీక్ష నిర్వహించేలా పంపిస్తామని తెలిపారు. గిరిజనులు అత్యధికంగా ఉండే దేవంకొండ, అచ్చంపేట ప్రాంతాలలో మద్దిమడుగును పుణ్యక్షేత్రంగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామని, సేవాలాల్ మహారాజ్ విగ్రహాన్ని మద్దిమడుగులో ఏర్పాటు చేసుకుందామని అన్నారు. దేవరకొండ లోని వెంకటేశ్వర స్వామి దేవాలయం అభివృద్ధికి గతంలో నిధులు ఇవ్వడం జరిగిందని, అసంపూర్తిగా నిలిచిపోయిన దేవాలయ పనులను పూర్తి చేసినందుకు రానున్న ఆర్థిక సంవత్సరంలో నిధులు కేటాయించి పూర్తి చేస్తామన్నారు .దేవరకొండ జూనియర్ కళాశాల అభివృద్ధికి 6 కోట్ల నిధులు ఇస్తామన్నారు. నియోజకవర్గ పరిధిలోని పెండ్లిపాకల తో పాటు, అన్ని లిఫ్ట్ ఇరిగేషన్లు ఈ అసెంబ్లీ హాయంలోనే పూర్తి చేస్తామని, అలాగే ఎస్ఎల్ బి సీని, డిండిని పూర్తి చేస్తామని చెప్పారు. తమ ప్రభుత్వ హయాంలో రెండేళ్లలో 61 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని ,24 గంటలు ఉచిత విద్యుత్తు ఇస్తున్నామని, 25 లక్షల ముప్పై ఐదువేల రైతు కుటుంబాలకు 25614 కోట్ల రైతు రుణమాఫీ చేశామని అన్నారు.ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే ప్రతి నియోజకవర్గానికి 3500 చొప్పున ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చామని, రాష్ట్రవ్యాప్తంగా 22,500 కోట్లతో నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇల్లు కట్టిస్తున్నామని, ఐటిడిఏ, చెంచులు ఎక్కువగా ఉండే ప్రాంతాలలో అదనంగా 25 వేల ఇండ్లు ఇవ్వడానికి ప్రత్యేకంగా జీవో తీసుకువచ్చామన్నారు. గతంలో తమ ప్రభుత్వం అధికారంలో ఉన్న 2004- 2014 వరకు లంబాడి తండాలు, ఆదివాసిగూడలో 25 లక్షల ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చిన ఘనత తమదేనని అన్నారు. రాష్ట్రంలో మూడు కోట్ల 10 లక్షల మంది సన్న బియ్యం తింటున్నారని, దేశంలో ఏ రాష్ట్రంలోనూ సన్న బియ్యం ఇవ్వటం లేదని తెలిపారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు ఇవ్వడం వల్ల రాష్ట్రంలో ఐదు లక్షల కుటుంబాలు బాగుపడుతున్నాయని ఆయన చెప్పారు. అవసరమైన, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఇచ్చామని చెప్పా రు. తెలంగాణ అభివృద్ధి, సంక్షేమం దిశగా ముందుకు వెళ్లడం జరుగుతున్నదని, దేవరకొండ నియోజకవర్గం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తామన్నారు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ 2 ఏళ్లలో దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో లేని విధంగా అభివృద్ధి ,సంక్షేమం కార్యక్రమాలు తెలంగాణలో జరుగుతున్నాయని అన్నారు. నల్గొండ జిల్లాలోని రెండు లక్షల 50000 మందికి సన్న బియ్యం ఇస్తున్నామని, జిల్లాలో లక్ష రేషన్ కార్డులు ఇచ్చామని, ధాన్యం కొనుగోలులో భాగంగా ఉమ్మడి నల్గొండ జిల్లాలో మూడు లక్షల 77 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొన్నామని తెలిపారు. రానున్న మూడేళ్లలో ఎస్ఎల్బీ సీ టన్నెల్ను తప్పనిసరిగా పూర్తి చేస్తామని, డిండి ప్రాజెక్టుకు 1800 కోట్లు మంజూరు చేసి పనులు మొదలు పెట్టామని, అలాగే దేవరకొండ నియోజకవర్గం లో పెండ్లిపాకల, ఇతర లిఫ్ట్ ఇరిగేషన్ పనులు వేగవంతం చేసి పూర్తి చేస్తామని తెలిపారు.రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కొడంగల్ లాగానే దేవరకొండను రెండవ కోడంగల్ గా చూసు కోవాలని కోరారు. దేవరకొండ నియోజక వర్గానికి రహదారులు మంజూరు చేయాలని కోరారు.ఇటీవలే 254 కోట్లతో హ్యాం రోడ్లు మంజూరు కాగా, రాష్ట్రవ్యాప్తంగా 11 వేల కోట్లతో రోడ్లకు టెండర్లు పిలిచామని, రాష్ట్రంలో అత్యంత వెనుకబడిన ప్రాంతంగా ఉన్న దేవరకొండ, అచ్చంపేట అభివృద్ధికి ప్రత్యేక దృష్టి నిలపాలని, దేవరకొండ ఏరియా ఆసుపత్రిని వంద పడకల నుంచి 200 పడకులకు స్థాయి పెంచాలని కోరారు. దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ సమావేశానికి అధ్యక్షత వహిస్తూ మాట్లాడారు. దేవరకొండ ఏరియా ఆసుపత్రిని వంద పడకల నుండి 200 పడకలకు పెంచాలని, దేవరకొండకు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కార్యాలయాన్ని మంజూరు చేయాలని, పెండ్లి పాకలతో పాటు ,ఇతర పెండింగ్ లిఫ్ట్ ఇరిగేషన్లు అన్ని పూర్తి చేయాలని, దేవరకద్ర జూనియర్ కళాశాలకు నూతన బిల్డింగ్ మంజూరు చేయాలని, నియోజకవర్గంలో 30 పడకల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల స్థాయి పెంచడంతోపాటు, అవసరమైన చోట నూతన ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలను మంజూరు చేయాలని ,మైదాన ప్రాంతంలో ఐటిఐ మంజూరు చేయాలని, దేవరకొండలోని వెంకటేశ్వర స్వామి దేవాలయానికి ఇదివరకే 11 కోట్లు మంజూరు చేయడం జరిగిందని, అది మధ్యలోనే ఆగిపోయిందని , ఎస్డిఎఫ్ నిధులనుండి నిధులు మంజూరు చేసి దేవాలయం పూర్తిచేయాలని, మైనార్టీ ఉర్దూ మీడియం పాఠశాల మంజూరు చేయాలని, నియోజకవర్గంలోని తాండ నుండి మండలాలకు, మండలం నుండి జిల్లా కేంద్రానికి రోడ్లు మంజూరు చేయాలని ,ఇందుకు రోడ్లకు నిధులు మంజూరు చేయాలని, కొత్తగా మంజూరైన మూడు మండలాలలో తహసిల్దార్, ఎంపీడీవో కార్యాలయాలకు భవనాలు ఇవ్వాలని, విద్యాపారంగా దేవరకొండను అభివృద్ధి చేయాలని ,మిషన్ భగీరథ తాగునీరు దేవరకొండకు రావడం లేదని, ప్రత్యేకంగా మిషన్ భగీరథ ద్వారా డిండి , చందంపేట మండలాలలో తాగునీటిని సరఫరా చేయాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, కుందూరు జైవీర్ రెడ్డి, అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ, దేవరకద్ర శాసనసభ్యులు మధుసూదన్ రెడ్డి, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, పలువురు కార్పొరేషన్ల చైర్మన్లు, తదితరులు ఉన్నారు. దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్ రాష్ట్ర ముఖ్యమంత్రిని పూర్ణకుంభం మొమెంటుతో శాలువాతో











# కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిని గెలిపించడమే లక్ష్యం

**బీబీనగర్,మేజర్,న్యూస్:** బీబీనగర్ పట్టణానికి చెందిన యువ నాయకుడు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి పంజాల శ్రీనివాస్ గౌడ్ ను భారీ మెజారిటీతో గెలిపించడమే తమ లక్ష్యం అని మాజీ ఎంపీటీసీ గోలి నరేందర్ రెడ్డి అన్నారు.శనివారం నామినేషన్ల విరమణ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించి గ్రామ అభివృద్ధికి తోడ్పడే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన సూచించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేసిందని వాటిని దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్క ఓటరు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని ఆయన కోరారు. గతంలో తాను కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి అతి తక్కువ ఓట్లతో ఓటమిపాలైన సంగతి గుర్తు చేశారు.రిజర్వేషన్ మార్పులతో బిసి వ్యక్తికి వచ్చిన సందర్భంగా తాను పూర్తి మద్దతుతో పంజాల శ్రీనివాస్ గౌడ్ ను సర్పంచ్ అభ్యర్థిగా బరిలోకి దింపామని తనపై ఉన్న నమ్మకంతో పంజాల శ్రీనివాస్ గౌడ్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన ఓటర్లను కోరారు.



## అవకాశం ఇస్తే సేవలో ముందుంటా..



**మునుగోడు, మేజర్ న్యూస్:** అవకాశం ఇస్తే సేవలో ముందుంటానని మాట ఇచ్చిందే చేస్తానని కొరటికల్ గ్రామం సిపిఐ పార్టీ బలపరిచిన అభ్యర్థి దండు వెంకటరమణ ఓటర్లను అభ్యర్థించారు.శనివారం తన ప్యానెల్ వార్డు సభ్యులతో కలిసి ప్రచారాన్ని మరింత వేగవంతం చేశారు. ప్రతి వీధి, ప్రతి ఇంటిని సందర్శిస్తూ ఓటర్లకు తన గుర్తు రిమోట్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ప్రజల సమస్యలను తెలుసుకుంటూ, వాటిని పరిష్కరించేందుకు తాను కట్టుబడి ఉన్నానని హామీ ఇచ్చారు.గ్రామాభివృద్ధే లక్ష్యమని, పదవికి వచ్చేవరకు కాదనీ వచ్చిన తర్వాత కూడా మాట నిలబెటుకునే నాయకత్వం అవసరమని ఆయన తెలిపారు. తాను సాధారణ కుటుంబానికి చెందిన వాడినేనని, పదవి కాదనీ, సేవకుడిగా పని చేయడానికి అవకాశం కోరుతున్నానని అన్నారు.గ్రామం అభివృద్ధి కావాలంటే జాగ్రత్తగా ఆలోచించి సరైన నాయకుడిని ఎన్నుకోవాలని ఆయన గ్రామస్తులను కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు దండు యాదయ్య,మందుల పండు , శ్రేణులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి



తిరుమలగిరి, మేజర్ న్యూస్ః భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ అందించిన భారత రాజ్యాంగం ద్వారా ప్రతి పౌరుడికి సమాన హక్కులు, అవకాశాలు కల్పించిందని,ఆయన చూపించిన మార్గంలో నడిస్తే దేశ అభివృద్ధి మరింత వేగవంతమవుతుందని పేర్కొన్నారు. రాజ్యాంగం ప్రసాదించిన ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైన వజ్రాయుధమని, ప్రతి ఓటరు తన ఓటును సక్రమంగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. రానున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో బాధ్యతతో వ్యవహరించి, అభివృద్ధి పట్ల కట్టుబాడి పనిచేసే నాయకులను ఎన్నుకోవడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు వై నరేష్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు కందుకూరి విష్ణు,ఎంఎస్పి ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి కందుకూరి సోమన్న మాదిగ,తెలంగాణ సామాజిక మహాసభ రాష్ట్ర కన్వీనర్ కొత్తగట్టు మల్లయ్య,కాంగ్రెస్ యువజన జిల్లా నాయకులు కందుకూరి అంబేద్కర్,జుమ్మీలాల్ నాయక్,గిలకత్తుల రాముగౌడ్,వంగరి బ్రహ్మం,లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ గుండాల మురళీధర్, అంబేద్కర్ యువజన సంఘం మాజీ అధ్యక్షులు చిప్పలపల్లి నాగార్జున,కందుకూరి ప్రవీణ్, రాంచంద్రన్ గౌడ్,గిరి గౌడ్,సుందర్,బాలకృష్ణ,దుస్స రామ్మూర్తి,కడెం లింగయ్య,రమష్,బిక్షం, తదితరులు పాల్గొన్నారు.

## వడపర్తి గ్రామ సర్పంచ్ ఏకగ్రీవం



**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్ః** మండల పరిధిలోని వడపర్తి గ్రామ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మానస పోటీ చేశారు శనివారం గ్రామంలో గ్రామ ప్రజలు మాట్లాడుకొని వడపర్తి గ్రామ సర్పంచ్ గా మానస ను ఏకగ్రీవంగా తీర్మానం చేశారు సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్న మానస కు భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ భువనగిరి మండలంలో అత్యధిక సర్పంచ్ సీట్లు కాంగ్రెస్ పార్టీ గెలవబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సేవే పరమావధి గ్రామాభివృద్ధే లక్ష్యం



**మునుగోడు, మేజర్ న్యూస్:** ప్రజా సేవే పరమావధి గ్రామాభివృద్ధే లక్ష్యం అని చల్మెడ గ్రామం కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి కొంక శంకరయ్య అన్నారు.శనివారం ఆయన చల్మెడ గ్రామంలో విస్తృత ప్రచారం నిర్వహించారు.ప్రజా సమస్యలే పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తానన్నారు.గ్రామంలో ఉన్న సమస్యలపై అవగాహన ఉన్నదని మీరు ఆశీర్వదించి గెలిపిస్తే ప్రతి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.ముఖ్యముగా తాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపిస్తానని తెలిపారు.అంతర్గత డ్రైనేజీలు,మహిళల సాధికారికతకు ప్రత్యేక పథకాలు,యువతకు ఉపాధి అవకాశాలు, క్రీడా వసతులు శానిటేషన్, కాలువల సమస్యల పరిష్కారం,విద్యా వసతుల మెరుగుదలపదవి కోసం కాదనీ సేవ కోసం వచ్చానని పేర్కొన్నారు. ఒక్క ఓటు ఒక్క అవకాశం చల్మెడ అభివృద్ధిలో మలుపు తీసుకురాబోతుందన్నారు. మీరు ఆశీర్వదించి తన గుర్తు ఉంగరం గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## బీఆర్ఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి



**కోదాడ, మేజర్ న్యూస్ః** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతిని శనివారం బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఎస్కే నయీమ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కోదాడ పట్టణంలో మున్సిపాలిటీ ఎదురుగా ఉన్న డాక్టర్ బీఆర్.అంబేద్కర్ విగ్రహానికి ఘనంగా నివాళులర్పించారు. ప్రతి ఒక్కరూ ఆయన ఆశయసాధన కోసం కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్,పార్టీ సీనియర్ నాయకుడు పయిడిమర్రి సత్యబాబు, మాజీ కౌన్సిలర్స్ అవవాల వెంకట్, మేదర లలిత, కర్ల సుందర్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి



**నేరేడుచర్ల,మేజర్ న్యూస్ః** నేరేడుచర్ల మండలంలోని దాచారం, పత్తేపురం గ్రామాలలో శనివారం భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాతగా, సామాజిక న్యాయం, సమానత్వం, ప్రజాస్వామ్యానికి బలమైన పునాదులు వేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, సంజీవ్, రాజు,రామకృష్ణ, వరుణ్,సంపత్, వంశీ, సాయి, బాబురావు, కార్తీక్, నాగరాజు, శ్రీను, సతీష్, రాంబాబు,చంటి, సాయి,అంజి,జానకి రాములు, చంటి నవీన్, ఉదయ్ కిరణ్, శ్రీకాంత్,సన్నీ పాల్గొన్నారు. పత్తేపురం గ్రామంలో: మండలంలోని పత్తేపురం గ్రామంలో శనివారం భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు.అనంతరం అంబేద్కర్ కమిటీ అధ్యక్షుడు ధార వెంకటేశ్వర్లు, కిరణ్ మాట్లాడుతూ దళితులకు చెరువు నీటిని వాడుకొని హక్కు ఉండాలని మహద్ చెరువు వద్ద అంబేద్కర్ సత్యాగ్రహం చేశారని వారు తెలిపారు. ప్రపంచంలోని ఎన్నో రాజ్యాంగాలను పరిశీలించి భారత దేశానికి సరిపడే రాజ్యాంగ రచించారని అన్నారు.

## ప్రజా సమస్యలే నా ముందున్న కర్తవ్యం

**వలిగొండ, మేజర్ న్యూస్ః** ప్రజా సమస్యలే పరిష్కారమే ధ్యేయంగా పనిచే స్తానని గోపరాజుపల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సలిగంజి పృధ్వి అన్నారు శనివారం ప్రతి ఇంట ఓటర్లను కలుస్తూ మన గ్రామంలో సమస్యలు వాటి అన్నింటిపై నాకు పూర్తిగా అవగాహన ఉందని మీరు పెద్ద మనసుతో ఆశీర్వదించి గెలిపిస్తే ప్రతి సమస్యను పరిష్కరిస్తానని



ఆయన అన్నారు భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకు వెళ్తానని ఆయన అన్నారు.

## గ్రామ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తా

వలిగొండ, మేజర్ న్యూస్ః



ఆశీర్వదించి గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని మండల పరిధిలోని నాతాళ్ల గూడెం కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కొడే లలిత ఐలయ్య అన్నారు. గ్రామాన్ని అభివృద్ధి చేయడమే నా లక్ష్యమని పదవి కోసం కాదు ప్రజల సంక్షేమం కోసం పనిచేసే వ్యక్తినని అన్నారు. స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో గ్రామానికి మరిన్ని నిధులు తీసుకువచ్చి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దుతామని పేర్కొన్నారు. గ్రామ ప్రజలు ఆశీర్వదించి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే నిస్వార్థంగా సేవ చేస్తానని అన్నారు గ్రామ అభివృద్ధి నా ప్రధాన లక్ష్యమని ఆమె తెలిపారు.

# సాయి ఈశ్వరాచారి ఆత్మహత్య కాంగ్రెస్, బిజెపి చేసిన ప్రేరేపిత హత్యనే



**వలిగొండ, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని బీసీ సంఘం,ఎస్సీ సంఘం, మాల మహానాడు, స్వర్ణకారుల సంఘాల ఆధ్వర్యంలో సాయి ఈశ్వరాచారి మృతి పై భువనగిరి చిట్యాల రహదారి పై రాస్తారోకో నిర్వహించారు సాయి ఈశ్వర చారి మృతి బీసీలకు నలబై రెండు శాతం బీసీలకు ఉద్యోగాలు రాజకీయ విద్యకు కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ పెద్దలు రాహుల్ గాంధీ కామారెడ్డి డిక్లరేషన్ లో మాట ఇచ్చి మడమతిప్పిన దాని గురించి, అదే విధంగా బిజెపి పార్టీ బీసీలకు నలబై రెండు శాతం పార్లమెంట్లో నైన్త్ షెడ్యూల్ చేర్చడానికి పార్లమెంట్లో మాట్లాడకపోవడం బీసీలకు నలబై రెండు శాతం రిజర్వేషన్లు కాంగ్రెస్ బిజెపి పార్టీల నిర్లక్ష్య కారణంగానే సాయి ఈశ్వర్ మనస్థాపనతో కిరోసిన్ పోసుకొని కాల్చుకోవడం జరిగినది, కాలిన తర్వాత అక్కడ స్థానికులు గాంధీ హాస్పిటల్ కి తరలించడం జరిగినది, సాయి ఈశ్వర్ మరణించడం జరిగినది, ఈ సందర్భంగా బీసీసంఘం మండల అధ్యక్షుడుసాయిని యాదగిరి మాట్లాడుతూ సాయి ఈశ్వర్ చావుతో కాదు పోరాటంతోనే మన హక్కులు సాధించుకోవాలని ఆయన అన్నారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు రామచందర్ అంజయ్య మాట్లాడుతూ సబండ జాతిలలో ప్రభుత్వాలపై పోరాటం చేయాలని అన్నారు, స్వర్ణకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు కొండపర్తి బాలా చారి, అదేవిధంగా మాజీ జడ్పిటిసి మొగుళ్ల శ్రీనివాస్ గౌడ్ పల్సం రమేష్ లు మాట్లాడుతూ సాయి ఈశ్వర్ మృతి బాధాకరమని అతని కుటుంబానికి ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని వారు అన్నారు, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు పెరమండ్ల యాదగిరి, సిపిఎం పట్టణ కార్యదర్శి గార్ధసు నరసింహ, బిఆర్ఎస్ నాయకులు సత్యనారాయణ, శ్రీనివాసచారి, బి సి పట్టణ అధ్యక్షుడు నానచర్ల రమేష్ లు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలకు రాజ్యాంగపరంగా మేమెంతో ఎంతో మాకంతా రిజర్వేషన్లు కల్పించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పబ్బు స్వామి, దాసోజు విఠలాచారి, సిహెచ్ వెంకటరమణ, తెలంగాణ ఉద్యమకారుల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు శీలం స్వామి, సందెయ్య, షాబుద్దీన్, మునుకుంట్ల అశోక్, సత్యనారాయణ రావు, శ్రీనివాస చారి, శాంతి కుమార్, పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడిగా అన్నపు గణేష్



**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ పిన్నం శ్రీశైలం బిఆర్ఎస్ పార్టీకి మద్దతు తెలుపుతున్నాడని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డికి తెలిపారు గ్రామ శాఖ అధ్యక్షుడిగా అతనిని సస్పెన్షన్ చేశారు నూతన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడిగా అన్నపు గణేష్ ను నియమించి ఎమ్మెల్యే నియామక పత్రం అందజేశారు ఈకార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ వర్ధంతి



**నేరేడుచర్ల,మేజర్ న్యూస్:** నేరేడుచర్ల మండలం పెంచలదిన్నె గ్రామంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మార్పీఎస్, అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ ప్రపంచంలోని వివిధ రాజ్యాంగాలను పరిశీలించి భారతదేశానికి సరిపోయేలా గొప్ప రాజ్యాంగాన్ని రచించారని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పోలిశెట్టి శ్రీనివాసరావు, మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు యడవల్లి అరుణ్ మాదిగ, ఉట్కూరు సైదులు, అల్వాల శ్రీధర్, పెరువు నాగరాజు, కట్టా రామారావు, మాధవరావు,ఆర్కే, ఉపేందర్, భుజంగరావు, అజయ్, శ్రవణ్, వెంకటకృష్ణ, గోపి, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ అందరివాడు



**కోదాడ, మేజర్ న్యూస్:** భారత రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరివాడు అని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాంపాటి శ్రీను ఆధ్వర్యంలో కోదాడ పట్టణంలోని హుజూర్నగర్ రోడ్డులో పార్టీ నాయకులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రపంచంలోనే అతి ఎద్ద రాజ్యాంగాన్ని భారత పౌరులకు అందించిన మహనీయుడు అంబేద్కర్ అని ఆయన ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు. రాజ్యాంగానికి అనుగుణంగానే బడుగు బలహీన వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రభుత్వం నేడుఅమలు చేస్తుందని, విద్యా ఉద్యోగాలలో రిజర్వేషన్లు కల్పించి వారి అభివృద్ధికి పాటు పడుతున్నామన్నారు. బలహీన వర్గాల అభివృద్ధి కోసం తనశక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. ఈకార్యక్రమంలో పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, మాజీ సర్పంచ్ ఎర్నేని బాబు, కాంపాటి శ్రీను, కందుల కోటేశ్వరరావు, చింతాబాబు మాదిగ, గంధం యాద గిరి, పంది తిరపయ్య,బషీర్,పిడతల శ్రీను, గంధం పాండు, గుండపంగు రమేష్, పుల్లయ్య, శేషు, పాలూరి సత్యనారాయణ, బాజాన్, ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.

# కోర్టు నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

## జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి.లక్ష్మి శారద



**కోదాడ, మేజర్ న్యూస్:** కోదాడ నూతనంగా నిర్మిస్తున్న కోర్టు నిర్మాణ పనులు వేగవంతం గా పూర్తి చేయాలని జిల్లా జడ్జి పి. లక్ష్మి శారద అధికారులకు, కాంట్రాక్టర్ కు సూచించారు. శనివారం నాడు కోదాడ కోర్టు పరిశీలనకు వచ్చిన ప్రధాన న్యాయమూర్తి పి.లక్ష్మిశారద,మొదటి అదనపు జిల్లా జడ్జి ఎం. రాధాకృష్ణ చౌహాన్లు కోర్టు హాల్స్,సెక్షన్ల, నూతన కోర్టు నిర్మాణ పనులను పరిశీలించారు.అనంతరం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ కోదాడ కోర్టులో కనీస సౌకర్యాలు లేకుండా న్యాయమూర్తులు, న్యాయవాదులు కక్షిదారుల కోసం పనిచేస్తున్నారని,ఇరుకైన గదుల్లో కోర్టుల నిర్వహణ చాలా ఇబ్బందులతో కూడుకుని వుందన్నారు. అందు కోసం నూతన భవన నిర్మాణ పనులు వేగవంతం చేసి, తక్కువ సమయంలో బిల్డింగ్ ను అందుబాటులో కి తీసుకురావాలన్నారు,అప్పటివరకు చిన్నచిన్న రిపేర్లు చేయించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తామన్నారు.బిల్డింగ్ నిర్మాణం కోసం జిల్లా కోర్టు వైపు నుంచి ఒక బిల్డింగ్ కమిటీ వేసి పనుల పర్యవేక్షణ చూస్తామన్నారు.పి.పి.లకు ఒక రూమ్,కక్షిదారులు నిలబడేందుకు నీడ కోసం ఒక షెడ్ కోసం ప్రతిపాదనలు పంపాలని కోరారు. కోదాడ కు జిల్లా అదనపు న్యాయస్థానం ఇవ్వాలని,మోతె మండలంను కోదాడ జురిడిక్షన్ లో కలపాలని,4 కోర్టులకు సరిపడా స్టాఫ్ ను కేటాయించాలని బార్ అసోసియేషన్ చేసిన విజ్ఞప్తిని పరిశీలిస్తామని ఆమె హామీ ఇచ్చారు. కోదాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి అధ్యక్షత న జరిగిన ఈ సమావేశంలో సీనియర్ సివిల్ జడ్జి కె.సురేష్,జూనియర్ సివిల్ జడ్జి లు కె.భవ్య, ఉమర్,బార్ అసో సియేషన్ ఉపాధ్యక్షులు ఉయ్యాల నర్సయ్య,ప్రధాన కార్యదర్శి రామిశెట్టి రామకృష్ణ, కమిటీ సభ్యులు వెంకటేశ్వరరావు,హుస్సేన్, నవీన్,చలం,ధనలక్ష్మి, రమేష్, సీనియర్ న్యాయవాదులు వై.సుధాకర్ రెడ్డి,మేకల వెంకటరావు, దేవబత్తిని నాగార్జున రావు,పాలేటి నాగేశ్వరరావు, గట్ల నర్సింహారావు, కొండల్ రెడ్డి, ఈదుల కృష్ణయ్య, సాధు శరత్ బాబు,వి రంగారావు, నాళం రాజయ్య, సంపేట సుధాకర్,రహీం, రామిరెడ్డి, ఏ.పి.పి.లు గౌస్ పాషా,కారింగుల కళ్యాణి, ఆర్ అండ్ బి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బిఆర్ అంబేద్కర్ వర్ధంతి



**మిర్యాలగూడ, మేజర్ న్యూస్:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని శనివారం మిర్యాలగూడ నియోజవర్గం మాడ్గులపల్లి మండలం తోపుచర్ల గ్రామంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి కార్యక్రమాన్ని మాల మహానాడు జిల్లా అధ్యక్షులు బొప్పని నగేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ భారతదేశానికి గొప్ప రాజ్యాంగాన్ని అందించిన మహానీయుడు డా. బి ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు పాటుపడి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలన్నారు. ఈ కార్యక్మంలో తోపుచర్ల గ్రామ పంచాయితీ మాజీసర్పంచులు గున్ రెడ్డి గోపాల్ రెడ్డి, మాల మానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు సామ రాజు, బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు గడ్డం శ్యాంసుందర్ రెడ్డి, బొప్పని శ్రీనివాస్ , పిట్టల శ్రీనివాస్, శ్రీనివాస్ బొప్పని రవి, వేముల కాశయ్య, వల్లపు దాస్ రవి బొల్లంపల్లి శ్రీను బొప్పని శేఖర్ బొప్పని సందీప్ పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధే నా లక్ష్యం

**విశ్వంభర, వలిగొండ:** గ్రామంలో నేను చేసిన సేవలను గుర్తించి నన్ను గెలిపించాలని గ్రామాన్ని అభివృద్ధి చేయడమే నా లక్ష్యమని లింగరాజు పల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి బొడిగే లింగస్వామి గౌడ్ అన్నారు ఆశీర్వదించి గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని అంతేకాకుండా గ్రామంలో ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటూ ఎవరి సమస్యనైనా పరిష్కారం కోసం కృషి చేస్తానని గ్రామంలోని సమస్యలపై ప్రభుత్వంతో పోరాడి నిధులు తీసుకువచ్చి గ్రామ సమస్యలను నెరవేరుస్తానని ఈ సందర్భంగా అన్నారు లింగరాజు పల్లి గ్రామ ప్రజలు నాకు ఒకసారి అవకాశం ఇచ్చి అత్యధిక మెజారీటీతో గెలిపిస్తే నిస్వార్థంగా సేవ చేస్తానని అన్నారు.

# కెరీర్‌లో ఎదగాలంటే నిరంతర అభ్యాసం అవసరం




**భూదాన్ పోచంపల్లి, మేజర్ న్యూస్:** విద్యార్థులు తమ కెరీర్‌లో ఉన్నత స్థానానికి ఎదగాలంటే నిరంతర అభ్యాసం అవసరమని క్యాప్‌జెమిని ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ మరియు సిటీవో–ముంబై ముకేశ్ జైన్ అన్నారు. శనివారము భూదాన్ పోచంపల్లి మండలం దేశ్‌ముఖిలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీలో “కెరీర్ క్లారిటీ ఇన్ టెక్” అనే అంశంపై శనివారం ప్రత్యేక అతిథి ఉపన్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. టెక్ ప్రపంచం ఎల్లప్పుడూ మారుతూ ఉంటుందని, ఈ రంగంలో విజయం సాధించాలంటే జిజ్ఞాసతో ఎల్లప్పుడూ కొత్త విషయాలను నేర్చుకోవాలని పేర్కొన్నారు. ఏవైనా సమస్యలు, సవాళ్లు ఎదురైనప్పుడు.. భయపడకుండా, వాటిని పరిష్కరించడానికి సృజనాత్మక ఆలోచనతో ముందుకు వెళ్లాలన్నారు. వైఫల్యాల నుండి నేర్చుకోవాలనే దృక్పథం ముఖ్యమని చెప్పారు. ఇతరులతో కలిసి పనిచేయడం, అభిప్రాయాలను గౌరవించడం,బాధ్యతాయుతంగా వ్యవహరించడం ఉద్యోగ జీవితంలో చాలా అవసరమని వివరించారు. సంక్లిష్టమైన డేటాను లేదా వ్యవస్థలను అర్థం చేసుకునే,విశ్లేషించగలిగే సామర్థ్యం పెంపొందించుకోవాలన్నారు. టెక్నాలజీలో వేగంగా మారుతున్న ట్రెండ్‌లకు అనుగుణంగా తమను తాము ఎలా తీర్చిదిద్దుకోవాలో విద్యార్థులకు ఆయన సూచనలిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఆర్‌సీఐ డైరెక్టర్ డాక్టర్ ఆర్. విజయ్ ,విజ్ఞాన్స్ యూనివర్సిటీ డైరెక్టర్ ప్రొఫెసర్ వైవీ దాసేశ్వర రావు, ఆయా విభాగాల డీన్లు, డైరెక్టర్లు, అధిపతులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఈశ్వరా చారి ఆత్మ బలిదానం బాధాకరం

**తిరుమలగిరి మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్రం లో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కామారెడ్డి బీసీ డిక్లరేషన్ చేసి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక మోసం చేసి ప్రస్తుతం పంచాయితీ ఎన్నికల్లో 17 శాతం కేటాయించి ఎన్నికలు నిర్వహించడం దుర్మార్గం అంటూ యువకుడు ఈశ్వరా చారి తీవ్ర మనస్తాపానికి గురై పెట్రోల్ పోసుకొని ఆత్మ బలిదానం చేసుకోవడం అత్యంత బాధాకరం అని సామాజిక తెలంగాణ మహాసభ రాష్ట్ర కన్వీనర్ కొత్తగట్టు మల్లన్న ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం తిరుమలగిరి మండల కేంద్రంలోని పూలే-అంబేద్కర్ చౌరస్తా వద్ద ఈశ్వరా చారి సంతాపసభ కార్యక్రమం నిర్వహించి ఈశ్వరా చారి చిత్రపటానికి పూల మాల వేసి నివాళ్ళర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ యువత ఆత్మ బలిదానాలు చేసుకోవద్దని తెగించి పోరాటం చేయాలి,బరి గీసి కొట్లాడాలని ఆయన పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ బీసీ సమాజానికి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని రిజర్వేషన్ల కోసం ప్రస్తుత శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకొచ్చి రాజ్యాంగ సవరణ చేసేలా చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు . ఈ సమావేశంలో సామాజిక ఉద్యమ నాయకులు కందుకూరి ప్రవీణ్ ,ఎమ్మార్పిఎస్ రాష్ట్ర నాయకులు కందుకూరి సోమన్న , బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి వంగరి బ్రహ్మం , రజక సంఘం నాయకులు పులిమామిడి సోమన్న , భిక్షం , మన ఆలోచన సాధన సమితి రాష్ట్ర కార్యదర్శి చేను శ్రీనివాస్ , మండల కన్వీనర్ గిలకత్తుల రాము గౌడ్ , జై భారత్ రాష్ట్ర నాయకులు దుస్సా రామ్మూర్తి , సిపిఎం పార్టీ నాయకులు కడెం లింగన్న , బహుజన నాయకులు పత్తేపురం యాదగిరి , లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ మురళి ధర్ , మాజీ అధ్యక్షులు రామచంద్రన్ గౌడ్ , వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాలకృష్ణ , బీసీ సంఘం నాయకులు పయ్యావుల వెంకన్న , పాల్గొన్నారు.



## ప్రజల ఆశీస్సులతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తా...!



**మర్రిగూడ, మేజర్ న్యూస్:** ఎరుగండ్లపల్లి గ్రామ ప్రజల ఆశీస్సులతో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తానని బీఆర్ఎస్ పార్టీ నుండి సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వల్లంల సంతోష్ యాదవ్ అన్నారు. శనివారం గ్రామ యువత ప్రజలతో మమేకమై గడప గడప ప్రచారాన్ని నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఆశీస్సులతో గ్రామ సేవకుడిలాగా మారి కొన్ని సంవత్సరాలుగా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. స్థానికంగా ఉంటూ ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ వారికి చేదోడు ఉన్నారు సంతోష్ యాదవ్. గ్రామానికి లక్షల రూపాయలు వెచ్చించి సామాజిక సేవా కార్యక్రమాలతో ప్రజలకు చేరువయ్యారు సంతోష్ యాదవ్. యువతకు క్రికెట్ పోటీలు నిర్వహించారు. నిరుపేదరికంతో చదవలేని వారికి ఆర్థిక సహాయం అందజేశారు. డీజేలు, గుళ్ళు గోపురాలకు ఆర్థిక సహాయాలు అందజేస్తూ ప్రజల్లో మమేకమవుతారు. సామాజిక కార్యకర్తగా ఉన్నప్పుడే అభివృద్ధి చేశానని ప్రజలు ఆశీర్వదిస్తే సర్పంచిగా మరింత అభివృద్ధి చేస్తానని వల్లంల సంతోష్ యాదవ్ తెలిపారు.

## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్వర్ధంతి



**వలిగొండ, మేజర్ న్యూస్:** భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా మాల మహానాడు ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో వర్ధంతి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాల మహానాడు జిల్లా అధ్యక్షులు పెరుమాండ్ల యాదగిరి, బీసీ సంఘం మండల అధ్యక్షులు సాయిని యాదగిరి, మాల మహానాడు మండల అధ్యక్షులు కూచిమల్ల నాగేష్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పల్లెర్ల రామచందర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల సంఘం రాష్ట్ర నాయకులు శీలం స్వామి ఎమ్మార్పీఎస్ మండల మాజీ అధ్యక్షులు అంజయ్య మాజీ జెడ్పిటిసి మొగుళ్ల శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ పల్సం రమేష్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు అఫ్రోజ్, బేడ బుడగ జంగాల నాయకులు మత్తు రాములు, మల్లేష్, పోలేపాక సత్యనారాయణ, కూచిమల్ల భగవంతు, మల్లం నరేష్, కూచిమల్ల నాగేందర్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు



**గరిడేపల్లి, మేజర్ న్యూస్:** పొనుగోడు గ్రామం సీనియర్ నాయకుడు గరిడేపల్లి బిఆర్ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షుడు జోగు అరవింద్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు 50మంది కాంగ్రెస్ పార్టీలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమక్షంలో చేరారు. చేరిన వారిలో పొనుగోడు మాజీ ఉపసర్పంచ్ గంద్ర సైదిరెడ్డి, హుజూర్నగర్ నియోజకవర్గ నాయకుడు జోగు రవీందర్ రెడ్డి ఏడిపాల నర్సిరెడ్డి, కుర్రి వెంకన్న (రైతు సమన్వయ డైరెక్టర్ ) బిఆర్ఎస్ గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు నందిపాటి సామ్రాట్, షేక్ జాన్ షరీఫ్ మత్స్యశాఖ సొసైటీ చైర్మన్ షేక్ పాలజానిబీ లిమత్స్యశాఖ సొసైటీ ప్రధాన కార్యదర్శి. మిడిసిన మెట్ల రాంబాబు బిసి సెల్ ప్రధాన కార్యదర్శి ఎస్కే ఫకీర్ నేలపట్ల శ్రీనివాస్ గౌడ్ నేలపట్ల అశోక్ మల్లికంటి ఉపేందర్ ఎస్.కె నాగులు ఎస్.కె నాగుల్ జానీ జూలకంటి నరేష్ అప్పికట్ల కిరణ్, చిలక మనోహర్, అవిరెల్లి వాసు , నంది పాటి పృథ్వి, తుంగతుర్తి రామకృష్ణ, మిడిసిన మెట్ల వీరప్రసాద్ , శశి రెడ్డి, మిడిసిన మెట్ల అప్పయ్య, మిడిసిన మెట్ల నాగేష్, ఎస్కే ఖాదర్ బాబు , ఎస్ కే జానీ, మధు, నందిపాటి అఖిల్, షేక్ సాయి షేక్ జాన్ సైదా, షేక్ లాలు, మరియు బిఆర్ఎస్ యూత్ లీడర్ , పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరగాలి సూర్యాపేట రూరల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్



**సూర్యాపేట రూరల్, మేజర్ న్యూస్:** మొదటి విడతలో ఎన్నికలు జరగనున్న సూర్యాపేట రూరల్ పరిధి గ్రామాలలో సూర్యాపేట రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్, ఎస్సై బాలు నాయక్ ఎన్నికల అధికారులతో కలిసి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు ఉన్న గ్రామాలను సందర్శించడం జరిగింది. గ్రామాల్లో ప్రశాంత వాతావరణము ఎన్నికలు జరిగి గ్రామాల ప్రశాంత గ్రామాలుగా పోలీస్ రికార్డ్స్ లో ఉండాలని సిఐ తెలిపారు. ఓటర్లు ముందస్తుగా వారి యొక్క పేర్లు తాజా ఓటర్ జాబితాలో ఉన్నాయో లేవో తనిఖీ చేసుకోవాలని ఎన్నికల రోజున పోలింగ్ బూత్ వద్ద క్యూలైన్లో నిలబడి వారి యొక్క ఓటును సక్రమ పద్ధతిలో సద్వినియోగం చేసుకోవాలని సిఐ తెలిపారు. ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులు నిబంధనలు మేరకు ప్రచారం నిర్వహించుకోవాలని అన్నారు. ప్రచార సమయంలో అభ్యర్థులు ఒకరికొకరు విమర్శలు చేసుకోవద్దని అంతా ఒక ఊరి గ్రామం వారమే అని గుర్తుంచుకోవాలని అన్నారు.

## మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ కి రాజీనామా



**మిర్యాలగూడ, మేజర్ న్యూస్:** మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోనివేములపల్లి మండల కేంద్రానికి చెందినగ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ నాగవెల్లి మధు కాంగ్రెస్ పార్టీకి పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు శనివారం ప్రకటించారు. ఈసందర్భంగా ఆయన మీడియాతో కష్టపడే కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీలో సముచిత స్థానం కల్పించాలని ఏఐసీసీ, పీసీసీ, నాయకులు పదేపదే చెబుతుండగా కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉన్న ప్పుడు అండగా నిలిచి పార్టీ బలోపేతానికి కృషిచేసిన కార్యకర్తలకు స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా తీరని అన్యాయం జరుగుతుందన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో మారుతున్న సమీకరణాలను చూసి కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కష్టపడి పని చేసిన కార్యకర్తలకు గుర్తింపు లభించపోవడంతో మనస్థాపానికి గురై కాంగ్రెస్ పార్టీతో పాటు పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి తన మద్దతుదారులతో కలిసి రాజీనామా చేస్తున్నట్టు ఆయన తెలిపారు. తన రాజకీయ భవిష్యత్తు నిర్ణయాన్ని ఒకటి రెండు రోజులలో తన మద్దతు దారులతో చర్చించిన అనంతరం తెలియజేస్తానన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి



**చండూర్ మేజర్ న్యూస్:** భారత రాజ్యాంగ నిర్మాత, బాబా సాహెబ్, భారతరత్న, డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా మున్సిపల్ కేంద్రంలోని అంబేద్కర్ నగర్ లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఆ మహనీయుడు చేసిన కృషిని సేవలను స్మరించుకున్నారు. అంబేద్కర్ ఆశయాల సాధనకు కృషి చేస్తామని, జోహార్ అంబేద్కర్ అంటూ నినదించారు. దళిత సంఘాల ఐక్య వేదిక కో ఆర్డినేటర్ అన్నెపర్తి యాదగిరి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అన్నెపర్తి యాదయ్య, అన్నెపర్తి మల్లేష్, అన్నెపర్తి ధనయ్య, బుషిపాక నగేష్, దుబ్బ ఉపేందర్, బీపంగి నరేష్, ఇరిగి వెంకటేష్, దుబ్బ గణేష్, మహ్మద్ జన్ను, అన్నెపర్తి శ్రీకాంత్, అన్నెపర్తి రాంబాబు, ఇక్బాల్, బుషిపాక మహేష్, మేతరి లింగయ్య, అన్నెపర్తి సిద్దార్థ, హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ వర్ధంతి



**చిట్యాల,మేజర్ న్యూస్:** రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శనివారం చిట్యాల పట్టణ కేంద్రంలోని కనకదుర్గ సెంటర్లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించిన మున్సిపల్ మాజీ చైర్మన్ కోమటి రెడ్డి చిన్నవెంకటరెడ్డి ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులుపోకల దేవదాస్,పోకల అశోక్, పోకల యేసురత్నం, జంపాల వెంకన్న, పోషబోయిన నరసింహ, ఫరీద్, చిత్రగంటి నాగరాజు, నూనె శ్రీకాంత్, దాసరి వెంకన్న, రుద్రారపు లింగస్వామి జిట్టా శ్రీకాంత్,గాదె రవి, కాటమయ,హరి, అప్సర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డా.బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి

**హాలియా మేజర్ న్యూస్:**భారత రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి విశ్వవిజ్ఞాని నవభారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి నామ లింగయ్య ఆధ్వర్యంలో హాలియా బస్టాండ్ ఎదురుగా ఉన్న ఆయన నిలువెత్తు విగ్రహానికి పూల మాలలు వేసి మాల సంఘ నాయకులు ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం జిల్లా నాయకులు నామ లింగయ్య,మోటమర్రి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగం రాసే సమయంలో ముందు ఆలోచనతో దేశంలో ఉన్న దళిత బహుజనులకు చట్టపరమైన సర్వ హక్కులు రాజ్యాంగంలో కల్పించి జీవితాలలో వెలుగులు నింపిన మహానీయుడు అంబేద్కర్ . విద్యా ఉద్యోగ రాజకీయ రంగాలలో రిజర్వేషన్లు కల్పించడం వలన అభివృద్ధిలో ముందుకు కొనసాగుతున్నారు. మాజీ ఎంపీటీసీ జిల్లా నాయకులు జంగయ్య మాట్లాడుతూ అగ్రకులాల రాజకీయ పాలకులు తమ స్వార్థ ఓట్ బ్యాంకు రాజకీయాల కోసం దళితులకు రాజ్యాంగం హక్కులను కాలరాస్తూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని రద్దుచేసి మనువాదాన్ని తీసుకురావాలని కుట్ర చేస్తున్నారు. భారతదేశ ప్రజలు కుల మత వర్గ భేదాలు సృష్టించి వాళ్ల మధ్య ఐక్యత లేకుండా చేస్తున్నారు, దళిత బహుజనులు కలిసి ఉంటే రాజాధికారం దిశగా పైనిస్తారని అగ్రకుల రాజకీయ నాయకులు రాజకీయ కుట్రలు చేసి దళిత బహుజనులను విడదీసి వారి రాజకీయ బానిసలుగా మలుచుకుంటున్నారు. రాజకీయ బానిసత్వం నుంచి విముక్తుల మౌతూ మన రాజ్యాంగాన్ని పరిరక్షించుట కొరకు పోరాటా లకు సిద్ధంకావాలని అంబేద్కర్‌వారసులైన దళిత బహుజనులకు జై భీమ్‌లతో మాలల పక్షాన విజ్ఞప్తి చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో. హాలియా మండల యూత్ నాయ కులు మోటమారి సురేందర్,, సమతాదళ్ సంఘ సభ్యుడు జాన య్య, జిల్లా నాయకులు నీరుడు ఇంద్రయ్య, హాలియా ఆటో అసోసియేషన్ అధ్యక్షుడు బుచ్చయ్య, నువ్వా



వినోద్,ఎన్ వెంకటయ్య, నామ సూర్య కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలే నా బలం ..వాళ్లే గెలిపిస్తారు..!



**మర్రిగూడ, మేజర్ న్యూస్:** గ్రామ ప్రజల సహకారంతో అభివృద్ధికి సై అంటున్నారు శివన్నగూడ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి రాపోలు యాదగిరి. శనివారం గ్రామంలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. గ్రామ యువత పెద్దలతో కలిసి గ్రామ అభివృద్ధి కోసం నూతన కార్యచరణ పనులను ప్రజల నుంచి అడిగి తెలుసుకున్నారు రాపోలు యాదగిరి. ప్రజలే నా బలం వ్యకిత్వానికి వాళ్లే ఓటు వేస్తారని రాపోలు యాదగిరి ధీమా వ్యక్తం చేశారు. గ్రామాన్ని అభివృద్ధి చేసే నాయకులకు ఓటు వేయాలని ఆగం కావద్దని ప్రజ లకు సూచించారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆశీస్సు లతో శివన్నగూడ గ్రామ సర్పంచ్ గా నామినేషన్ వేసినట్లు తెలిపారు. కాగా రాపోలు యాదగిరి పై గ్రామ ప్రజలకున్న ఆప్యాయత స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికల్లో మెజారిటీ తెచ్చిపెడుతుందని పలువురు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## ప్రజల నీరాజనాలు అందుకుంటున్న కొడాల



మర్రిగూడ ,మేజర్ న్యూస్: మర్రిగూడ మండలానికి చలివేంద్రం అంటే గుర్తుకొచ్చే పేరు కొడాల వెంకట్ రెడ్డి. కరోనా మహమ్మారి ప్రబలినప్పటి నుండి మర్రిగూడ చౌరస్తా బస్టాండ్ ఆయా గ్రామాలలో మహాలక్ష్మి పేరుతో చలివేంద్రాలు ఏర్పాటు చేసి స్థానిక ప్రజల బాటసారుల దాహాన్ని తీర్చారు వెంకట్ రెడ్డి. కెవిఆర్ హెల్పింగ్ హాండ్స్ పేరుతో కరోనా సమయం నుండే కూరగాయలు నిత్యవసరాల పంపిణీ చేసి అప్పుడే ప్రజల నాయకుడు అనిపించుకున్నారు కోడాల. ఏ సమయంలోనైనా ఆపద వచ్చిందంటే చాలు చలించిపోతారు. రాజుపేటతండ, వట్టిపల్లి గ్రామపంచాయతీలలో ప్రజల మద్దతుతో పాటు అంతులేని యూత్ ఫాలోయింగ్ కె.వి.ఆర్ సొంతం. తనను నమ్ముకున్న నాయకులను గెలిపించేదాకా పోరాడుతారు. సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ రాజుపేటతండా గ్రామ ప్రజల గుండెల్లో పదిలంగా స్థానం సంపాదించుకున్నారు వెంకటరెడ్డి. నూతనంగా ఏర్పడ్డ రాజుపేటతండా గ్రామపంచాయతీ అన్ని రకాలుగా అభివృద్ధి చెందాలనే సంకల్పంతో స్థానిక సంస్థలే ఫ్లాట్ ఫారంగా భావించి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆశీస్సులతో కాంగ్రెస్ పార్టీ నుండి సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తూ గెలుపు రేసులో ముందుకు వెళ్తున్నారు కొడాలి వెంకట్ రెడ్డి. మనం కూడా అతను గెలవాలని కాంక్షిస్తూ ఆల్ ది బెస్ట్ చెబుదాం.

## నర్సిరెడ్డి గెలుపు కాంక్షిస్తూ భారీ ర్యాలీ



**మర్రిగూడ, మేజర్ న్యూస్:** సామాజిక కార్యకర్త యువతకు అండగా గ్రామ ప్రజల పెద్ద కొడుకుగా యరగండ్లపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నుండి సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన పులిమామిడి నర్సిరెడ్డి శుక్రవారం గ్రామంలో సుమారు 300 మందితో భారీ ర్యాలీ నిర్వహించారు. ఆ పార్టీ మండల అధ్యక్షుడు రాందాస్ శ్రీనివాస్ సారథ్యంలో మహిళలు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి గడపగడపకు కాంగ్రెస్ పార్టీ అనే అనే నినాదంతో సర్పంచ్ అభ్యర్థి నర్సిరెడ్డికి జేజేలు పలికారు. కొన్ని సంవత్సరాలుగా గ్రామ అభివృద్ధి కోసం నర్సిరెడ్డి చేస్తున్న సేవా కార్యక్రమాలను గుర్తించుకొని ప్రజలు నర్సిరెడ్డికి హారతులు పలికారు. ఒక అవకాశాన్ని ఇవ్వండి గ్రామం అభివృద్ధిని పరుగులు పెట్టిస్తానని ఓట్లను అభ్యర్థించారు. సొంత ఖర్చులతో గ్రామంలో నీటి సమస్యల కోసం మూడు బోర్లు వేయించారు. గ్రామంలో ఉన్న స్వాముల కోసం ఉన్నత పాఠశాలలో ఒక సన్నిధానాన్ని సొంత ఖర్చులతో ఏర్పాటు చేయించారు. కూర్చోవడానికి బెంచీలు ఇలా ఒక్కటేంటి కోలాట ఆడే మహిళలకు సాంప్రదాయ నృత్యాలు పోవద్దని ప్రత్యేక శిక్షణ ఇప్పించారు. ఇలా చెప్పుకుంటూ పోతే గ్రామంలో ఒక లిస్టు అవుతుంది. సర్పంచిగా తనను గెలిపిస్తే ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆశీస్సులతో గ్రామం మరింత అభివృద్ధిని చూస్తుందని పులిమామిడి నర్సిరెడ్డి ప్రజలను ఓట్లు అభ్యర్థిస్తున్నారు.

## కష్టాల కడలిలో కార్మిక కుటుంబాలు



**గరిడేపల్లి, మేజర్ న్యూస్:** కష్టాల కడలిలో ఉన్న కార్మిక కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని మండలం భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు జంజనం కోటేశ్వరావు కోరారు. శనివారం మండల సీఐటీయూ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాటాడుతూ రాజ్యంలో ఎన్నో ప్రభుత్వాలు మారినా కార్మిక కుటుంబాల జీవితాల్లో మార్పు లేకపోయిందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కష్టాల కడలిలో బతుకుతున్న కార్మికులు హెల్త్ చెకప్ పేరుతో చేస్తున్న వసూళ్లు పూర్తిగా వృథా అవుతున్నాయని విమర్శిం చారు.ప్రమాద మరణం, సహ జ మరణం, పూర్తి పాక్షిక అంగవైకల్యానికి సంబంధించిన కార్మిక సంక్షేమ పథకాలు ప్రభుత్వమే నేరుగా నిర్వహించాలని, ప్రైవేట్ కంపెనీలకు బాధ్యతలు అప్పగించే విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అలాగేపనిచేసే కార్మికులకు వేలిముద్రలు తీసే విధానం కార్మిక వర్గానికి అన్యాయం చేస్తుందని, ఈ పద్ధతిని వెంటనే నిలిపేయాలని కోరారు .పెండింగ్‌లో ఉన్న కార్మిక క్లైమ్స్‌ను తక్షణమే పరిష్కరించాలని, కార్మిక సంక్షేమ కార్యాలయంలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసి ఇన్చార్జ్‌లను కాకుండా శాశ్వత అధికారులను నియమించాలని ప్రభుత్వాన్ని కోరారు.

## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి



**మునుగోడు,మేజర్ న్యూస్:** భారత రాజ్యాంగా నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలను శనివారం మండల కేంద్రంలోనీ అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యములో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ ఆశయాలను సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## సూర్య కథనానికి స్పందన

### బాధిత కుటుంబానికి రూ.50వేల ఆర్థిక సహాయం

**మునుగోడు,మేజర్ న్యూస్:** మండలంలోని కొంపల్లి గ్రామానికి చెందిన పగిళ్ల రాకేష్ రెండు కిడ్నీలు చెడిపోయి ప్రాణాలతో పోరాటం చేస్తూ దాతల సహాయం ఎదురు చూస్తున్నాడనీ శుక్రవారం సూర్య దినపత్రిక ప్రాణాలతో పోరాటం దాతల సహాయం కోసం ఎదురుచూపులు అనే కథనాన్ని ప్రచురించింది. ఇట్టి విషయం గ్రామానికి చెందిన దుర్గామాత సభ్యులు వెదిరే పూలమ్మ ఫౌండేషన్ చైర్మన్ వెదిరే మేఘారెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే స్పందించిన పూలమ్మ ఫౌండేషన్ చైర్మన్ వెదిరే మేఘారెడ్డి మానవత్వంతో గ్రామస్థుల ద్వారా రూ. 50 వేల రూపాయల నగదును పంపించగా, నల్గొండలోని ఒక ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న రాకేష్ ను వారు పరామర్శించి అందజేశారు. మానవత్వంతో ఆర్థిక సహాయం చేసిన వెదిరే మేఘారెడ్డి ను,కథనాన్ని ప్రచురించిన సూర్య ప్రతినిధికి కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**మునుగోడు,మేజర్ న్యూస్:** మండలంలోని ఊకోండి గ్రామానికి చెందిన చందపాక లింగస్వామి కుమారుడు చందపాక హర్షవర్ధన్ (10) అటో బోల్తా పడి శుక్రవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న గ్రామానికి బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పోలగోని సైదులు గౌడ్ శనివారం హర్షవర్ధన్ పార్థివ దేహాన్ని సందర్శించి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చి,ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. తన వంతుగా కుటుంబ సభ్యులకు రూ. 10 వేలు రూపాయల ఆర్థిక సహాయంను అందజేసి మానవత్వం చాటుకున్నారు. ఆయన వెంట యువకులు,గ్రామ ప్రజలు ఉన్నారు.